


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 06 ఆగస్టు 2025

పేజీలు 8




శ్రీమఠం పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు

**మంత్రాలయం, (ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ (ప్రతినిధి) :** పూజ్యాయా రాఘవేంద్రాయా.. సత్యధర్మ రతాయచ..!!భజతాం కల్పవృక్షాయా..నమతాం కామధేనవే..!!శ్రీ రాఘవేంద్రస్వాముల వారిని పూజ్యులు అనితెలుపుతుంది..ఈశ్లోకం.. సత్యం, దర్మం వైపుకు రాయలువారి దీక్షకు అనువుగా ముందుకుపోతున్న వారిపట్ల కల్పతరువుగా,భక్తుల పాలిట కామదేనువుగా కోరిన కోర్కెలు తీర్చే గురు రాఘవేంద్రులు బృందావనంలో సజీవంగా వెలసిన శ్రీమఠం ఎంతో మహిమానిత్యం ప్రసిద్ధికెక్కింది..

మిగతా 2లో



బృందావననికి వజ్రకవచం

# మహిమాన్వితం..
# మంత్రాలయ క్షేత్ర దర్శనం

- భక్తుల ఇలవేల్పు గురు రాఘవేంద్రులు
- 8వ తేదీ నుండి శ్రీమఠంలో "నవరాత్రోత్సవాలు"
- 11వ తేదీన మద్యారాధన
- నవ మంత్రాలయ నిర్మాణంలో శ్రీ సుబుదేంద్రతీర్థులు



విద్యుత్ అలంకరణలో మాడవీధి దృశ్యం

నా ప్రజలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం
రాష్ట్ర పరిశ్రమలు ,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్
కర్నూలులో ఘనంగా టీజీ.భరత్ జన్మదిన వేడుకలు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రజలకు సేవ చేయడం నా పూర్వ జన్మ అదృష్టమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం కర్నూలు నగర వ్యాప్తంగా మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలుఅట్టహాసంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలులోని వివిధ వార్డులలో తిరుగుతూ నాయకులు,ప్రజలతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

# కర్నూలు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం



మంత్రి టీజీ.భరత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తు కేక్ తినిపిస్తున్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు

# అక్రమంగా ఎల్లెల్సీ గ్రావెల్ తరలింపు

- ఎల్లెల్సీ కాలువ పటిష్టతను కోల్పోతున్న సాగునీటి కాల్వగట్లు
- ఇరిగేషన్ కిందిస్థాయి సిబ్బంది అండతోనే కాలువ మట్టి తరలింపు
- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు



తుంగభద్ర దిగువ కాలువ పై జెసిబితో అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్న దృశం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** తుంగభద్ర దిగువ కాలువపై ఉన్న మట్టిని కొందరు స్వార్థ పరులు అక్రమంగా తరలిస్తున్నప్పుటికి జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు. ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పెద్దకడుబూరు మండల పరిధిలోని తుంగభద్ర దిగువ కాలువకు ఇరువైపులా ఉన్న కాల్వ గట్లు పైన ఉన్న గ్రేవెల్‌ను మేకడోనా గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు కలసి రాత్రి వేళల్లో జెసిబిలతో కాల్వపైన ఉన్నమట్టిని తవ్వి ట్రాక్టర్లు ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు.అక్రమంగా మట్టిని తరలిస్తున్న కొంతమంది విషయాన్ని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పెద్దకడుబూరు పోలీసులకు సమాచారం చేరవేశారు.దీంతో పోలీసులు హుటాహుటిన

మిగతా 2లో

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు

- అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి
- సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలి
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా, డీఆర్వో కు వినతి



కలెక్టరేట్ ఎదుట ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

# జర్నలిస్టుల హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే డిమాండ్
- జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతి



మాట్లాడుతున్న ఏపీయుడబ్ల్యూజే నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేసింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరింది. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం ఏపీయుడబ్ల్యూజే జిల్లా కమిటి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్ లాల్, గౌరవ సలహాదారుడు జనార్ధన్ రెడ్డి, కనకరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబుతో పాటు పలువురు విలేఖరులు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షులు మారం జనార్ధన్‌రెడ్డి

మిగతా 2లో

సూర్య




यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలు ప్రధాన శాఖ (03201)**

చిరునామా: కర్నూలు మెయిన్ పెద్దమార్కెట్ వద్ద, కర్నూలు, ఆంధ్ర ప్రదేశ్ 518001
Phone No. 9321931842, email id: ubin0803201@unionbankofindia.bank

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు (రిజిష్టర్డ్ పోస్ట్ విత్ అక్‌నాలెడ్జిమెంట్ డ్యూ)

Ref:03201/SARFAESI/2025-26/01 తేది:10-07-2025 ప్రదేశం:కర్నూలు

1ఏ). శ్రీమతి బి.శాంతమ్మ (దరఖాస్తుదారు) భర్త: పి.నారాయణ, ఫ్లాట్ నెం. 301, రాఘవేంద్ర నగర్, వెంకటేశ్వర రెసిడెన్సీ, ఐటిసి సమీపాన, కర్నూలు(జిల్లా), మొబైల్: 8179011510.
శ్రీమతి బి.శాంతమ్మ భర్త: పి.నారాయణ, ఫ్లాట్ నెం. 34, సర్వే నెం. 225, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గ్రూప్ హౌసింగ్ లేఅవుట్‌లో, దిన్నెదేవరపాడు గ్రామం & జిపి, కర్నూలు(జిల్లా)
శ్రీమతి బి.శాంతమ్మ డి నెం. 9 104,ఎ1,1 క్రిష్ణనగర్, కల్లూరు, కర్నూలు - 518002
శ్రీమతి బూర్ల శాంతమ్మ తండ్రి : బి. అంజినయ్య, డినెం. 2/76-ఎ-1092, ఎస్‌సి కాలనీ, ఆలూరు గ్రామం, కర్నూలు (జిల్లా) - 518395.
1బి). శ్రీ పి.నారాయణ (సహ-దరఖాస్తుదారు) తండ్రి : పి మాదన్న, ఫ్లాట్ నెం. 301, రాఘవేంద్ర నగర్, వెంకటేశ్వర రెసిడెన్సీ, ఐటిసి సమీపాన, కర్నూలు (జిల్లా)
శ్రీ పి.నారాయణ తండ్రి : పి మాదన్న, డి.నెం.84-35-2, షరీన్ నగర్, కల్లూరు, కర్నూలు - 518003 బకాయి దారులకు

ఆర్యా / అమ్మా,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద ప్రకటన. పైన తెలిపిన చిరునామాలోని నం.1 అయిన మీరు మా కర్నూలు ప్రధాన శాఖ నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలను పొందారు మరియు బకాయిలు / వాయిదా / వడ్డీని తిరిగి చెల్లించుటలో / ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించుటలో మీరు విఫలమయ్యారు మరియు అందువలన ఆర్‌బిఐ మార్గదర్శకాల నిబంధనలో ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు అనుగుణంగా మీఖాతా/లు 09.07.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించ బడినది. 09.07.2025 నాటికి మొత్తం రూ.26,91,083.11 (ఇరవై ఆరు లక్షల తొంభై ఒక్క వేల ఎనభై మూడు రూపాయల పదకుండు పైసలు) మీఖాతాలో బకాయిగా ఉన్నాయి.
పైన తెలిపిన ఖాతా(ల)కు సంబంధించి పైన తెలిపిన చిరునామాలోని నం.1 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

| సౌకర్య రకం 032016650000059 | ఎన్‌పిఏ తేది 09.07.2025 నాటికి బకాయి మొత్తం రూ. | వర్తింప చేయబడని వడ్డీ రూ. | అపరాధ వడ్డీ (సామాన్య) రూ. | బ్యాంక్‌కు అయిన వ్యయం/ ఛార్జీలు | బకాయి మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| HL001 | 26,34,410.00 | 56,673.11 | - | - | 26,91,083.11 |
| మొత్తం | 26,34,410.00 | 56,673.11 | - | - | 26,91,083.11 |

మొత్తం బకాయి: రూ. 26,91,083.11 (ఇరవై ఆరు లక్షల తొంభై ఒక్క వేల ఎనభై మూడు రూపాయల పదకుండు పైసలు) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు
బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తం బకాయి లేదా చెల్లించబోయే మొత్తం బకాయి నిమిత్తం తిరిగి చెల్లింపు హామీ కల్పించేందుకు దిగువ వివరించబడిన స్థిరాస్తి తనఖా రూపంలో శ్రీమతి **బి.శాంతమ్మ** (దరఖాస్తుదారు) 18.02.2022న డాక్యుమెంట్ నెం. 2344/2022 ద్వారా జాయింట్ ఎస్ఆర్ఓ కర్నూలు వద్ద దస్తావేజు పత్రాలు నిర్వహించారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ కల్పించారు.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరణ: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, కర్నూలు జిల్లా & మండలం, దిన్నెదేవరపాడు గ్రామం & గ్రామ పంచాయితి, సర్వే నెం. 225లో 1106/0012/బి/కెఎన్ఎల్/డిఎన్‌పి/2020 నెంబరుతో అనుమతి పొందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గ్రూప్ హౌసింగ్ లేఅవుట్‌లో ప్లాట్ నెం. 34లో 142.50 చ.గజాలు లేదా 1282.50 చ.అడుగుల విస్తీర్ణపు భూమిలో 900.00 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో అసంపూర్తిగా నిర్మితమైన నివాస గృహం యావత్తు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 37, పశ్చిమం: 30 అడుగు వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 33, దక్షిణం: ప్లాట్ నెం. 35. మొత్తం విస్తీర్ణం 142.50 చ.గజాలు లేదా 1282.50 చ.అడుగులు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)లోని నిబంధనల మేరకు మీచే వ్రాసుకోబడిన రుణ దస్తావేజు పత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం మొత్తం రూ. 26,91,083.11 కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటు బకాయిలను ఈప్రకటన అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా పూర్తిగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని ఇందుమూలముగా కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగిస్తూ పైన తెలిపిన సెక్యూరిటీలను జప్తు చేసుకోవడం మాకు తప్పనిసరి అవుతుంది.
చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన మీదట, బ్యాంక్ యొక్క సమ్మతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడ్డారు / నివారించబడ్డారు.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్13లోని సబ్‌సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

-మీ విశ్వాసపాత్రులు, అధీకృత అధికారి


# మహిమాన్వితం..మంత్రాలయ క్షేత్ర దర్శనం

(మొదటి పేజీ తరువాయి)



శ్రీ మఠంలో భక్తులు



శ్రీమఠంలో ఉన్న పుష్కరిణి దృశ్యం

మంత్రాలయం శ్రీ రాఘవేంద్రుల దర్శనార్థం దేశ నలుమూలలనుండి నిత్యం భక్తులు కదలి రావడం, బృందావనాన్ని దర్శించుకోవడం, శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆశీర్వాదాలు పొందడంతో ఎంతో పుణ్యఫలంగా భావిస్తారు.. గురురాయలు వారా సప్తరాత్రోత్సవాలు ఈనెల 8వ తేదిన ఫీఠాదిపతులు ద్వజారోహణతో ఆరంభిస్తారు. ఏడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో 11వ తేదిన జరిగే స్వాముల వారి మద్యారాదన ఎంతో విశిష్టం అయినది. ఆ దినం శ్రీ రాయలు వారు మహారథోత్సవంపై ఆశీనులై భక్తజననికి దర్శన భాగ్యం కలిపిస్తారు..
పావన తుంగభద్ర నది చెంతన బృందావనంలో సజీవంగా ఉంటూ భక్తుల మోరను ఆలకించే గురు రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రోత్సవాలకు మంత్రాలయం ముస్తాబు అవుతుంది.. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలుగకుండా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు మఠం సిబ్బందిని సన్నదం చేశారు.. శ్రావణమాసం ఆరంభం అయిన నాటినుండి తుంగబద్రమ్మ భక్తి పారవశ్యంతో పులకించి పోతుంది.. శ్రీ రాఘవేంద్రుని నామస్మరణ మంత్రాలయం చేరుకున్న భక్తులకు నమ్మిన నా మది మంత్రాలయం అనే భావన హృదాయాల్లో పదిలం చే స్తుంది.
**శ్రీ రాఘవేంద్ర స్వాముల చరితం :** శ్రీ గురు రాఘవేంద్ర స్వామి హిందూ మతంలో ఓ గురువు. స్వాముల వారు 16వ శతాబ్దంలో జీవించారని చరిత్రుల చెబుతున్నాయి. ఇక ఆయన శిష్య బృందం భక్త ప్రహాల్లాదుడుగా గత జన్మ అవతారమని భావిస్తారు. తమిళనాడు రాష్ట్రంలోని తిమ్మనభట్టు, గోపికాంబాలకు 1595లో( శ్రీ రాఘవేంద్ర స్వామి ) జన్మించారు. ఆయన జన్మనామం వెంకటనాధుడు..అయితే ఆయన సన్యాసం స్వీకరించాక శ్రీ రామఘవేంద్రుడి నామకరణం మార్చుకున్నారు. ఆయన కర్ణాటలోకి పంచముఖీ ప్రాంతంలో తపస్సు చేశారని నాడు అక్కడ శ్రీ పంచముఖీ ఆంజినేయ స్వామి ప్రసన్నుడు ఆయ్యాడని చరిత్ర చెబుతుంది. ఇలా ఆయన మంత్రాలయంకు చేరుకొని గురువుక భోదన చేశావారని, ఆదోని నవాబ్ సద్దు మసూద్‌ఖాన్ శ్రీ రాయల వారికి నాటి మంచాల గ్రామాన్ని దానంగా ఇచ్చారని, నేటికి గజిట్‌లు క్షుణ్ణంగా తెలుపుతున్నాయి. మాధవరంకు సమీపంలో శ్రీ రామచంద్రుడు తేత్రయుగంలో కాలుమోపిన బండరాయితో శ్రీస్వాముల వారి బృందవనాన్ని నిర్మించడం జరిగింది. సీతారాముల పాదుకలు మోపిన ఈ బండరాయి 700 ఏళ్లు పూజలు అందుకుంటుంది.
**నవ మంత్రాలయం నిర్మాణంలో పీఠాధిపతులు :** శ్రీ రాఘవేంద్ర స్వాములు కొలువైయిన నాటి మంచాల గ్రామం దినదిన అభివృద్ధి చెందుతూ నవ మంత్రాలయం దిశగా అడుగులు వేస్తుంది. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో శ్రీ రాయుల వారి ఆలయం ప్రహారి అంతా శోభాయమానంగా రూపుదిద్దుతుంది. గర్భగుడి గాలి గోపురం కొత్త హంగులతో దర్శనం ఇస్తుంది. ఆలయ ప్రాంగణ మాడ వీధులు కనులు చమ్మరిల్లేలా ఆధ్యాత్మికతను కల్లకు చూపుతుంది. ఆలయంలో శ్రీ రాయల వారి పురాతన వస్తువుల ప్రదర్శన భక్తులను పార్వసింప చేస్తుంది. ఇక బృందావనం వజ్రకవచంతో మిరిమిట్లు గొలుపుతుంది. మరో అడుగు ముందుకు వేసి స్వామి వారి ఆలయానికి ఈశ్యానంన పెద్ద పుష్కరణి నిర్మాణం చేపట్టడంతో అక్కడ ఆధ్యాత్మికం, ఆహ్లాదం రెండు కళ్లల కనువిందు చేస్తుంది. ఆలయ స్వర్ణ శిలామండపం రూపుదిద్దుకుంటుంది. బృందవనం మండపానికి బంగారు పూత వేయించడం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో శ్రీమఠంతో పాటు నవ మంత్రాలయం నిర్మాణంలో కీలక భూమిక శ్రీ సుభుదేంద్రతీర్థులు చేపడుతున్నారని నేటి మంత్రాలయంను తిలకించిన ప్రతి భక్తులనికి అర్థం అవుతుంది.
**8 నుండి సప్తరాత్రోత్సవాలు :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవాలు ఈనెల 8వ తేదిన ధ్వజారోహణతో ఆరంభమై 14వ తేదిన అంకురార్పణతో ఉత్సవాలు ముగిస్తాయి. ఈ ఉత్సవాల సందర్భంగా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలతో పాటు తెలుగు రాష్ట్రాల భక్తులు స్వామి వారిని దర్శించుకొని కృపకు పాత్రులు అవుతారు. 7రోజుల పాటు శ్రీమఠంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో శోభామయంగా జరుగుతాయి. 11వ తేది మధ్యాహ్నం 12 గంటలకు రాఘవ రాయుల దర్శనం మంత్రాలయం వీధుల్లో మహా రథోత్సవం నిర్వహించడంతో మధ్యారాధనోత్సవాలు వైభవంగా చేపడుతారు.

# కర్నూలు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి టీజీ.భరత్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అన్నదానం, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.
**ప్రత్యేక పూజలు :** మంత్రి టీజీ భరత్‌ను స్వగృహంలో వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆ తర్వాత జిల్లా గోరక్షణ మహాసంఘం గోశాలలో టీజీ భరత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు నమస్కారం చేసి ప్రదక్షిణలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఓల్డ్ బస్టాండ్‌లోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో పాస్టర్లు ప్రార్థన చేశారు. అనంతరం చిన్న అమ్మవారి శాలలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.
**సేవా కార్యక్రమంలో :** పెద్ద మార్కెట్‌లోని చేపల మార్కెట్ వద్ద టిడిపి నాయకులు చేపల రమేష్ ఆద్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని మహిళలు, వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. డివిఆర్ సంస్థల తరపున గోశాలకు ట్రాక్టరును మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా వెంకటేశ్వరరెడ్డి అందించారు. అనంతరం సిక్యాంపులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆ తర్వాత శ్రీరామ్ నగర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్ట్రెచర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మౌర్య ఇన్‌లో పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్లను మహిళలకు మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు. అంతకుముందు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన 1, 2, 10, 11, 12, 48, 49, 50, 51, 52వ వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. గజమాల వేసిన అనంతరం కేక్‌కట్ చేయించారు. జమ్మిచెట్టు ప్రాంతం, సి క్యాంపు టీజీవి కళాక్షేత్రం ప్రాంతంలో ఏర్పాటు చేసిన సబలో మంత్రి టీజీ భరత్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. 4, 5, 6, 7, 8, 9, 14, 15, 16, 17, 18, 22. 23, 24, 25వ వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంత రం కలెక్టర్ ఆఫీస్ ఎదురు గా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.



హారతి తీసుకుంటున్న మంత్రి టీజీ భరత్



గోమాతకు పూజలు చేస్తున్న మంత్రి



మంత్రి టీజీ.భరత్ దంపతులను ఆశీర్వదిస్తున్న వేద పండితులు



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి టీజీ.భరత్



# స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు- ప్రజలను ఇబ్బందులకు గురి చెయ్యొద్దు

**– ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా**



**ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ల వల్ల గతంలో కంటే అధిక బిల్లులు వస్తున్నాయని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు – ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు అని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. మంగళవా రం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐక్యవేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు అధ్యక్షతన నంద్యాల విద్యుత్ కార్యాలయం, విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించి విద్యుత్ ఎస్ఈ సుధాక ర్‌కుమాంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ముస్లిం జేఏసీ నాయకులు అబులైజ్, వెల్ఫేర్ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అన్సర్‌బాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌వైడీ ప్రసాద్, క్రిష్టియన్ జేఏసీ తెలుగు ఉభయ రాష్ట్రాల కన్వీనర్ మన్యం జానయ్య, సీఐటీయు కార్యదర్శి కెఎండీ గౌస్ పాల్గొనగా సీపీఎం జిల్లా కార్యదర్శి టి రమేష్‌కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ అనుచరుడు అదాని కోసమే ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, స్మార్ట్ మీటర్ల బిగింపుకు ప్రభుత్వం ఎటువంటి ప్రత్యేకమైన జీవో తీసుకొని రాలేదని, విద్యుత్ అధికారులు ఎక్కడా చెప్పడంలేదని అన్నారు. గత వైఎస్ఆర్‌సీపీ రూ. 35 వేల కోట్లు ప్రజలపైన భారం వేసిందని, ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ గగ్గోలు పెట్టిందని, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని అన్నారు. చంద్రబాబు కుమారుడు లోకేష్ స్మార్ట్‌మీటర్లను పగలగొట్టాలని చెప్పారని అన్నారు. ఈ రోజు కేవలం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే రూ. 2771 కోట్లు విద్యుత్ భారాలు ప్రజలపైన మోపిందని, కూటమి ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రూ. 1271 కోట్లు ప్రజలపైన భారం మోపడానికి రెడీ అయ్యారని ఆరోపించారు. గతంలో చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచి తొమ్మిది సంవత్సరాలు అధికారంలో లేకుండా పోయారని, మళ్లీ ఇప్పుడు స్మార్ట్ మీటర్ల గండం చంద్రబాబుకు మొదలైందని అన్నారు. కాబట్టి తక్షణమే స్మార్ట్‌మీటర్లను తీసి వేయాలని, విద్యుత్ చార్జీలను పూర్తిగా రద్దు చేసి ప్రజల మేలు చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు వెంకటలింగం, జైలాం, సుబ్బారావు, సాయి, హరి, వెంకటేశ్వర్లు, రానా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**అవగాహన కల్పిస్తున్న పోలీసులు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళలు, విద్యార్థినీల భద్రత కోసం శక్తియాప్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రత కోసం శక్తి వాట్సప్ నెంబర్ 7993485111కు అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసినా స్పందించేలా శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామన్నారు. బాల, బాలికలు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా బ్యాడ్ టచ్ చేస్తే వెంటనే గురువులు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థినీలకు రక్షణ, భద్రత ఉంటుందని శక్తి టీం బృందాలు తెలియజేసినట్లు తెలిపారు.

## ఆశా వర్కర్ల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

**– ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి**



**వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఆశా వర్కర్లు**

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఈనెల 30,31వ తేదిలలో జరిగే ఆశ వర్కర్ల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి రజీయాబీ పేర్కొన్నారు. మంగళవారం ఆస్పరిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాష్ట్ర మహాసభలు వాల్‌పోస్టర్లు విడుదల చే శారు. అనంతరం ఆశ వర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి రంజాబి, జిల్లా అధ్యక్షురాలు దస్తగిరిమ్మ, మండల కార్యదర్శి రాధమ్మలు మాట్లాడుతూ, భారతదేశంలో మత శిశువు మరణాలను తగ్గించాలని ధ్యేయంతో కేంద్ర ఆరోగ్య మిషన్లోభాగంగా ఆశా కార్యకర్త వ్యవస్థ ఏర్పాటు చేసిందని, ఆశ వర్కర్స్ గర్భస్థ స్త్రీలను గుర్తించడం వారి ఆరోగ్యం కొరకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను వారికి తెలియజేయడంతో పాటు గ్రామాల్లో అంటురోగాలు రాకుండా నివారణ చర్యలను ప్రచారం చేయడంలో ముందుంటారు. ఉద్యోగ భద్రత పిఎఫ్ కనీస వేతనం వారంతపు సెలవులతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు సామాజిక భద్రత కింద వేతనంతో సగం పెన్షన్‌తోపాటు ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలను కడపలో విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సువర్ణ, స్వర్ణలత, రాజి,లత,మని,వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలన్నీ ప్రజల అరచేతిలోనే

**తహశీల్దార్ భారతి**



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇక ప్రభుత్వ సేవలన్నీ ప్రజల అరచేతిలోకి వచ్చాయనీ, ఆయా వివిధ రకాల సేవల కోసం ఇంటర్నేట్ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం మన మిత్ర వాట్సప్ (వాట్సప్ గవర్నెన్స్) సేవలపై తహశిల్దార్ భారతీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. ఈఓ శివకుమార్‌గౌడ్, సంబందిత అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అసంక్రమిక వ్యాధులపై శిక్షణ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో మంగళవారం అసంక్రమిక వ్యాధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెఎంసి కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి శాంతికళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్సిడి 4.0 క్యాన్సర్ వ్యాధిపై సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వ్యాధి నిపుణులకు దంత వైద్య నిపుణులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటే ఈ వ్యాధిని నియంత్రించవచ్చునని అన్నారు. మానవ జీవనశైలి ఆహార అలవాట్లు తగిన శారీరక శ్రమ లేకపోవడం కారణంగా ఈ వ్యాధి ఎక్కువ అవుతుందన్నారు. మనిషి యొక్క మానసిక, శారీరక ఒత్తిళ్ల కారణంగా సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులలో క్యాన్సర్ ఒకరికి ఉంటే కుటుంబమంతా బాధను అనుభవిస్తుందన్నారు. కావున కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రికి ప్రతి మంగళ, గురువారాల్లో ఓపి నెంబర్ 222కు రెఫర్ చేసే ముందు హెచ్ఐవి, హైపటైటిస్ బిసి పరీక్షలు నిర్వహించి పంపాలని తెలిపారు. మానవ శరీరంలో గోళ్లకు, వెంట్రుకలకు తప్ప మిగిలిన అన్ని భాగాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందన్నారు. శరీరంలో ఉండే కణజాలం తన రూపాన్ని మార్చుకొని విస్తృతంగా పెరగడాన్ని క్యాన్సర్ అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్ హెచ్ఓడిలు డా. సుధారాణి, డా. సింధియా శుభప్రద, అసంక్రమిక వ్యాధుల పర్యవేక్షక అధికారి మహేశ్వర ప్రసాద్, డా. వెంకట సుబ్బ నాగరాజు, డా. సాయి మాధురి, డా. బిందు మాధవి, డా. వంశీకృష్ణ, డా. శివప్రసాద్, డా. సందీప్ రెడ్డి, డా. మోహన్ కృష్ణ, డా. విజయభాస్కర్, డా. మంజుష, డా. స్టైలిష్ ఫ్లోరోసిన్ కన్సల్టెంట్ సుధాకర్ , ఎన్‌సిడిఏపి డమాలజిస్ట్ వేణుగోపాల్, ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ మల్లికార్జున, ఫైనాన్స్ కన్సల్టెంట్ అరుణ, ప్రొజెక్షనిస్ట్ పాల్గొన్నారు.




**డాక్టర్ల బృందంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ ,కెఎంసి కళాశాల ప్రిన్సిపల్ ,డిఎంహెచ్ఓ**

## మహానంది క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** శ్రావణ మాసాన్ని పురష్కరించు కొని మహిళల సౌభాగ్యం కోసం నిర్వహించే వరలక్ష్మి వ్రతా లను ఈనెల 8వ తేదీన మహానంది క్షేత్రంలో సామూహికంగా నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని తెలిపారు. మంగళవారం దేవస్థానం కార్యాలయంలో వారు మాట్లాడుతూ దాతల సహకారంతో 8వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి వ్రతం నిర్వహించుకోవాలని అన్నారు. ఈ వరలక్ష్మి వ్రతానికి నంద్యాలకు చెందిన అవ్వారు గౌరినాథ్, సరస్వతి దంపతులు దాతలుగా వ్యవహరిస్తున్నారని, పూజా సామాగ్రి అంతా దేవస్థానం వారే అందించడం జరుగుతుందని అన్నారు. వ్రతం అనంతరం వాయన, తాంబులాదులు ముత్తైదువలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అన్నప్రసాదం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## డంపు యార్డు తయారుకావడంలో ప్రజలే కారణం



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో ఉన్నటువంటి గుర్రప్ప స్వామి దర్గా ముందు డంప్ యార్డుగా తయారు కావడానికి చుట్టు పక్కల నివసిస్తున్న ప్రజలే కారణమయ్యారు. దర్గా ముందే చెత్తా చెదారం అన్ని తీసుకొచ్చి వేయడంతో ఆ చెత్తా చెదారం అంతా ఒక డంపు యార్డులా తయారైందని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ఎన్నిమార్లు శుభ్రం చేసినా చుట్టు పక్కల నివసిస్తున్న ప్రజల దోరణి మారకపోగా ఆ చెత్తా చెదారం కుప్పలుగా తయారై దుర్వాసన వెదజల్లుతుంది. గత సంవత్సరం యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ తరపున ఒక్కొక్క ఇంటికి రెండు బుట్టలను చెత్త వేసుకునేందుకు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా దర్గా చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు చెత్తా చెదారం వేయకుండా పంచాయతీ చెత్త ట్రాక్టర్ వచ్చినప్పుడు వేయాలని దీంతో శుభ్రంగా ఉంటుందని పలువురు కోరారు.

## పైప్‌లైన్ మరమత్తు పనులు పూర్తి

**– 21, 25వ వార్డులకు యధావిధిగా త్రాగునీటి సరఫరా**

**– నగరపాలక కమీషనర్ పి.విశ్వనాథ్**



**పనులను పరిశీలిస్తున్న కమీషనర్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దేవనగర్ సమీపంలో అదనపు రైల్వేలైన్ పనుల కారణంగా దెబ్బతిన్న మున్సిపల్ 400ఎంఎం పైప్‌లైన్ మరమత్తు పనులు పూర్తి అయ్యాయని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సమస్య ప్రదేశానికి వెళ్లి మరమత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేవనగర్ సమీపంలో కెసి కెనాల్ రైల్వే లైన్ మధ్యలో మున్సిపల్ 400ఎంఎం పైప్‌లైన్ ఉందని, సోమవారం రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా పైప్‌లైన్ పగిలిపోయిందన్నారు. వెంటనే పైప్‌లైన్ మరమత్తు పనులను ప్రారంభించి మంగళవారం సాయంత్రానికి పూర్తి చేశామన్నారు. ఫలితంగా 21, 25వ వార్డుల్లో తాగునీటి సరఫరా బుధవారం నుండి యధావిధిగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిఈఈలు గిరిరాజ్, నరేష్, ట్యాబ్ ఇన్‌స్పెక్టర్లు రఫి, మాధవస్వామి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలిచ్చే సంస్కృతిని అలవాటు చేయండి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** తల్లిపాలిచ్చే సంస్కృతిని అలవాటు చేయాలని ఐసిడిఎస్ పిడి పి విజయ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కెవిఆర్ గార్డెన్స్‌లోని బాబూజీ నగర్ అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలకు చిరుకానుక అందచేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా తినాలని సూచించారు. దీనివల్ల తల్లి, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానం అన్నారు. కుటుంబ సభ్యులు బాలింతలకు అండగా ఉంటూ తగిన జాగ్రత్తలను సూచించాలన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ప్రాజెక్టు సిడిపిఓ అనురాధ, ఈఓ రాజేశ్వరి, సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడి వర్కర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**బాలింతలకు చిరుకానుక అందచేసి ఆశీర్వదిస్తున్న ఐసిడిఎస్ పిడి**

సూర్య
www.suryaa.com



## పండుగ వాతావరణంలో ప్రభుత్వ ఆసుపత్రి

**– నిరంతరం ప్రజాసేవకు సంసిద్ధంగా ఉంటాం**
**– రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



మంత్రి సమక్షంలో స్ట్రెచర్ ట్రాలీలు అందిస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలను సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెఎంసి కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సిబ్బంది టీజీ భరత్‌కు పుష్పగుచ్చాలతో ఘనస్వాగతం పలికారు. సేవా కార్యక్రమంలో భాగంగా కిమ్స్ హాస్పిటల్ 5, ఓమేగ హాస్పిటల్స్ 5, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 5 మొత్తం 20 స్ట్రెచర్స్ ట్రాలీలు ప్రభుత్వ వైద్యశాలకు టీజీ భరత్ జన్మదినం సందర్భంగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ముందుండి ప్రజలకు సేవ చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం అనునిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాపాలన కొనసాగించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి మెరుగైన వైద్య సేవలకు తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, అడ్మినిస్ట్రేషన్ సింధూ సుబ్రమణ్యం, ఐసిసిఎస్ ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, ఓల్డ్ అసోసియేషన్ సంఘ వైద్యులు డా. గోవిందారెడ్డి, డా. బాల మద్దయ్య డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర పుస్తకావిష్కరణ

**– టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు టిడిపి కార్యాలయంలో యువగళం పాదయాత్ర పుస్తకాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి వారి కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. గత పాలనలో రాష్ట్రంలో వైసిపి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగించారని ఎటుచూసినా అరాచకం, హత్యలు, మహిళలపై అత్యాచారాలతో అరాచక పాలన వలన వ్యవస్థల నిర్వీర్యం అయ్యిందని ప్రశ్నిస్తే అరెస్టులు, ఇసుక, మద్యం, మైనింగ్, భూదందా మాఫియాలతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారిపోయారని అలాంటి తరుణంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేను మీకు అండగా ఉంటానని ముందుకొచ్చి ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించడం కోసం 2023 జనవరి 27న కుప్పం నుండి యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్త పాదయాత్రకు నాంది పలికారని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రకు సంబంధించిన పుస్తకాన్ని ప్రారంభించడం జరిగిందని, పాదయాత్ర రాష్ట్రం మొత్తం 4,123కి.మీల మేర అన్ని నియోజకవర్గాలలో వారి పాదయాత్ర కొనసాగిందని ఇందులో భాగంగా వారు ఏ నియోజకవర్గంలోకి వెళ్లారో అక్కడ నియోజకవర్గ నాయకులు ప్రజలతో మమేకమై వారి సమస్యల పట్ల మేమున్నామని భరోసా ఇచ్చారని అందులోని ముఖ్యమైన ఘట్టాలను ఒక పుస్తకం రూపంలో ప్రచురితం చేసి నారా లోకేష్ అన్ని జిల్లాలకు పంపడం జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, విజయ్ కుమార్, పుల్లయ్య, పి హనుమంతరావు చౌదరి, ఎల్‌వి ప్రసాద్, అమర్‌నాథ్ రెడ్డి, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మారుతి ఫ్యాక్టరీలో ఉద్యోగుల తొలగింపు అక్రమం

**– ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్...**
**– స్థానిక ఉద్యోగులను తొలగించడమే యాజమాన్య ధ్యేయం**
**– మారుతి ఇస్పాత్ ఎనర్జీ ఫ్యాక్టరీ ముందు ఉద్యోగుల ధర్నా**



నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాక్టరీ ఉద్యోగులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామం సమీపాన ఉన్న మారుతి ఇస్పాత్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 15మంది ఉద్యోగులను తొలగించడం అక్రమమని ఉద్యోగులు పేర్కొన్నారు. మంగళవారం మారుతి ఫ్యాక్టరీ ముందు తొలగించిన ఉద్యోగులతోపాటు వారికి మద్దతుగా సుమారు 100 మంది ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగులను తొలగించేటప్పుడు కంపెనీల చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయాలని, అవేవి చేయకుండా తొలగించడం నిబంధనలకు విరుద్ధమే నన్నారు. 2008లో ఫ్యాక్టరీ స్థాపించేటప్పుడు స్థానికులకు 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. ఉద్యోగాల నుంచి తమను తొలగిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆత్మహత్యలే శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో జీతాలు కూడ పనికితగ్గ వేతనం చెల్లించడం లేదని వాపోయారు. తమకు న్యాయం జరగకపోతే మరిన్ని పోరాటాలు చేస్తామని ఉద్యోగులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఫ్యాక్టరీ నష్టాల్లో ఉందని, అబద్దాలు చేబుతున్నారని, వేరే రాష్ట్రం నుంచి ఉద్యోగులతో ఇక్కడ పని చేయిస్తున్నారన్నారు. తమకు న్యాయం జరిగేంతవరకు ఫ్యాక్టరీ వద్ద నిరసన వ్యక్తం చేస్తామన్నారు. నరసింహులు, శివరాజ్, తిమ్మరాజు, రామానుజులు, గౌస్, శేఖర్, చెన్నప్ప, శివ, హరిచంద్రరెడ్డి, టిప్పుసుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## టీజీ భరత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**– కుడా ఛైర్మెన్ సోమిశెట్టి ,ఆయన తనయులు**



టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సోమిశెట్టి, తనయులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ జన్మది నాన్ని పురస్కరించుకుని వారి స్వగృహం నందు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మరియు తనయుడు సోమిశెట్టి కిషోర్, సోమిశెట్టి నవీన్‌లు కలిసి సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ మంత్రి టీజీ భరత్ ఇ లాంటి పుట్టినరోజు వేడుకలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుపుకో వాలని అతని భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రజా సేవలో పాటుపడేలా రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ఆశీర్వదిం చాలని కోరారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించు కున్న టీజీ భరత్ నాయకత్వంలో కర్నూలు జిల్లాలో మరిన్ని పరిశ్రమలు వచ్చి జిల్లాలో నిరుద్యోగ సమస్య తలెత్తకుండా, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనలో ముందుండేలా నాయకత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీ మఠంలో సినీనటుడు సాయికుమార్



రాఘవేంద్రుడి సన్నిధిలో సినీనటుడు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం మంగళవారం సినీ నటుడు సాయి కుమార్ విచ్చేశారు. ముందుగా వీరు శ్రీ మఠం కారిడార్‌కు చేరుకోగానే ధార్మిక అధికారి శ్రీపతాచార్, సహాయ పిఆర్ఓ హోన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచారిలు మఠం సాంప్రదాయ బద్దంగా ఘనస్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని మహామంగళ హారతి వంటి విశేష పూజలు చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల స్వామిజీ శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి పూర్వాశ్రమ కుమారుడు అప్రమేయాచార్, కృష్ణాస్వామి, మఠం ద్వారపాలకులు అనంతస్వామి, ప్రకాష్ స్వామి, పవన్ స్వామి, మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజల్, కానిస్టేబుల్ రంగస్వామి పాల్గొన్నారు.

## ఆదోనిలో భారీ వర్షం

**– పొంగి పొర్లిన వాగులు, వంకలు**
**– లోతట్టు ప్రాంతాలను ఆదోని సబ్ కలెక్టర్ పరిశీలన**



**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతమైన రాయనగర్ కాలనీలను మున్సిపల్, రెవిన్యూ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాలు కొనసాగుతున్న నేపద్యంలో తక్షణ చర్యలు తీసుకొని నీటి నిల్వలు తొలగించేలా మున్సిపల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఏలాంటి సమస్యలు ఎదుర్కొన్నా స్థానిక అధికారులను సంప్రదించి సహాయం పొందాలని ఆయన సూచించారు. పట్టణంలో డ్రైనేజీ, కాల్వల శుభ్రత, వర్షపు నీటి పారుదల పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అధిక వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలన్నారు. వారికి అవసరమైన పునరావాసం అందించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఉప తహాశీల్దార్ బాబు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య, మున్సిపల్ రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకే యువతకు నైపుణ్య శిక్షణ




మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**– ఉత్పాదక,సేవా రంగాలలోని 35 యూనిట్లకు రూ.121.44 లక్షల విలువైన రాయితీ మంజూరు**
**– ర్యాంప్ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక ప్రారిశ్రామిక వేత్తలను ప్రొత్సహించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**



జాబ్ మేళా బ్రోచర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉత్పాదక, సేవా రంగాలలోని 35 యూనిట్లకు మొత్తంగా రూ.121.44 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రమోషన్ కమీటి, జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న, మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్ తదితరాలలో రాయితీ ప్రయోజనాలు కల్పిస్తోందని అన్నారు. గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం 139 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 131 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని అన్నారు. ఇంకా 8 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద చేపడుతున్న సర్వేను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ర్యాంప్ కార్యక్రమం ద్వారా సూక్ష్మచిన్న, మధ్య తరహా పరిశ్రమల పెంపుదలకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ద్వారా పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలుగా మండలాల్లోని యువత ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యాల మేరకు జిల్లాలో స్కిల్ హబ్స్, ఈఎస్ఈలలో జాబ్ మేళాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంత మంది యువత నైపుణ్య శిక్షణను పొందుతున్నారన్న అంశంపై నైపుణ్య వెబ్‌సైట్‌ను కలెక్టర్ పరిశీలించారు. 2025లో నిర్వహించే జాబ్‌మేళా బ్రోచర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎంఎస్ మహాబూబ్ బాషా, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, ఎల్‌డీఎం రవీందర్‌కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం... నిలబెట్టుకుంటున్నాం

- సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నాం
- రాష్ట్ర మంత్రి టిజి.భరత్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం గూడెం కొట్టాల వారికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం అశోక్ నగర్ నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో గూడెం కొట్టాల లో అత్యంత ఖరీదైన ఒక ఎకరం స్థలంలో 150 మందికి జీవో ఎంఎస్ నెంబర్:30 ప్రకారం ఇళ్ల పట్టాలను ప్రస్తుతం రెవెన్యూ శాఖ తరపున ఇస్తున్నామని ఆ తరువాత రిజిస్టర్డ్ పట్టాలను వారి పేరు మీద అందజేస్తామని మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. రాష్ట్రంలో ఈ జీవో నెంబర్ 30 ని జనవరి 2025 నెలలో ఇచ్చిన ప్రకారం మొదటి సారి మంత్రి నారా లోకేష్ గారి నియోజకవర్గం మంగళగిరి లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి కర్నూలులో ఇళ్ల పట్టాలు ఇచ్చి రికార్డ్ సృష్టించడం జరిగిందని మంత్రి తెలియజేశారు. దీనిని ఇంత త్వరగా కార్యరూపంలో పెట్టడం వెనక కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్య,ఆర్డిఓ తహసీల్దార్ల కృషి ఉన్నదని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు మీకు కాలువలు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాలు, రోడ్లు మున్సిపాలిటీ వారి ద్వారా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు. ప్రజలు గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు చాలా కష్టాలు, నష్టాలు అనుభవించారని దానిని గుర్తుపెట్టుకుని 164 సీట్లతో మా ప్రభుత్వాము ఏర్పాటుకు మద్దతు ఇచ్చి వారికి బుద్ధి చెప్పారని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న మహిళలందరికీ రాష్ట్రమంతా తిరగే వెసులు బాటుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలియజేశారు. టిడ్కో గృహాలను ఈ సంవత్సరం చివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, జగన్నాథ్ గట్టు లో గల ఇండ్లను కూడా అందుబాటులోకి తెస్తామని, అలాగే టీవీ9 కాలనీ ఇండ్లు మరియు కర్నూలు నగరంలో చాలా సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ మంత్రి భరత్ గారు జీవో 30 వచ్చినప్పటినుండి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ 40 సంవత్సరముల నుండి నివాసం ఉంటున్న గూడెం కొట్టాల వాసులకు ఈ సంవత్సరం జనవరి లో ఇచ్చిన జీవో 30 ప్రకారం వారికి ఇళ్లపట్టాలను అందించే చర్యలు చేపట్టేందుకు తీవ్రంగా కృషిచేసి మాకు అన్ని విధాల సహకరించి ఈరోజు 150 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించారని రేపటినుండి ఆ స్థలాలు మీ సొంతమని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 30 ప్రకారం గూడెం కొట్టాలలో 150 మందికి ప్రస్తుతం రెవెన్యూ పట్టాలు ఇస్తున్నామని ఆ తర్వాత రిజిస్టర్ పట్టాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మక్తుమ్ బీ మరియు హుస్సేన్ బీ మాట్లాడుతూ మేము గత 40 సంవత్సరాలు నుండి ప్రతి ప్రజా ప్రతినిధిని ఇళ్ల పట్టాలు ఇవ్వండి అని వేడుకున్నాము కానీ ఎవరు మాకు న్యాయం చేయలేదు. యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గారు వాగ్దానం చేశారు, ఇప్పుడు మంత్రి టి. జి.భరత్ గారు మరియు అధికారులు మాకు న్యాయం చేశారని మంత్రికి, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 150 మందికి మంత్రి అధికారుల చేతులు మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డిఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు గూడెం రాజశేఖర్, మనోజ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదాయం పెంచి.. అభివృద్ధి చూపిస్తాం

- స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటాం
- కీలక అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్‌కి ఆదాయాన్ని పెంచి, వాటితో నగరాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం ఆయన, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి రెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి కీలకమైన మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా 13వ వార్డు ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది వద్ద రూ.15 లక్షలతో పాకెట్ పార్కులో పచ్చదనం ఏర్పాటుకు, 2వ వార్డులో క్రెడాయ్ అధ్వర్యంలో గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పన్నుల మీదే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మరో పెట్రోల్ పంప్‌ను ఏర్పాటు చేశామని, కార్పొరేషన్ వాహనాలు కూడా ఇక్కడి ఇంధనాన్నే వినియోగించుకోవడం ద్వారా ప్రజాధనాన్ని ఆదా చేయవచ్చన్నారు. ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది ఒడ్డున మునుపు డంప్ ఏర్పడి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉండేదని, ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి పాకెట్ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే గ్రావెల్, ఫెన్సింగ్ పనులు పూర్తి అయ్యాయని, త్వరలో పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తుఆహ్లాదంగా,ఆకర్షణీయంగామారుతుం దన్నారు.

**గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం :** పాత నగరంలో పురాతన కట్టడమైన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చి, పరిసరాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తమ విజ్ఞప్తి మేరకు క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని, ముందుగా రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

**కల్లూరు ప్రాంత రూపురేఖలు మారుస్తాం :** కల్లూరు అర్బన్ రూపురేఖలను మారుస్తామని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. 16 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ.50 కోట్ల ప్రత్యేక నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రజా



ప్రతినిధుల ఆలోచనల మేరకు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నమన్నారు. కార్పొరేషన్ కి ఆర్థిక వనరుల సమకూర్చేం దుకు ప్రజాప్రతినిధులు సం పూర్ణ సహకారం అందిస్తున్నా రని కొనియాడా రు. క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముం దుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని కమిషనర్ పేర్కొన్నారు.

# గాయత్రీ గోశాలకు ట్రాక్టర్ బహుకరణ



మంత్రి టీజీ భరత్, కుటుంబ సభ్యుల సమక్షంలో ట్రాక్టర్‌ను అందించిన వెంకటేశ్వర్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి టీజీ భరత్ జన్మదినం సందర్భంగా ఆయన ఎంతో భక్తిశ్రద్ధలతో, వ్యయ ప్రయా సాలకోర్చి నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి గోసేవా సమితికి రూ.10లక్షలు విలువ గల ట్రాక్టర్‌ను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో డివిఆర్ గ్రూప్ సంస్థల అధినేత డి వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో డివిఆర్ సిటీ డిజిటల్ జనరల్ మేనేజర్ ఎస్‌కె మహేష్, శ్రీ గాయత్రి గోసేవా సమితి ప్రతినిధులు డివి జగదీష్, ఇల్లూరు లక్ష్మయ్య, టీఎస్ విజయ్ కుమార్‌తో పాటు డివిఆర్ గ్రూపు సంస్థల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిఆర్ గ్రూపు సంస్థల అధినేత డి వెంకటేశ్వర్ రెడ్డి, డివిఆర్ సిటీ డిజిటల్ జనరల్ మేనేజర్ ఎస్‌కె మహేష్‌లు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీ గాయత్రి గోసేవా సమితి గోశాలను మంత్రి టీజీ భరత్ వ్యక్తిగతంగా ఎంతో భక్తిశ్రద్ధలతో సంస్థ కార్యవర్గం ద్వారా నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రతిఒక్కరు శ్రీ గాయత్రి గోసేవ సమితి సందర్శించి గోమాత సేవలో తరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరు తమ పిల్లలను గోశాలకు తీసుకెళ్లి గోమాతకు సేవ చేయడం అలాగే తమ ఇళ్లల్లో జరిగే ఫం క్షన్లను గోశాలలో నిర్వహించుకోవడం వల్ల పుణ్య ఫలితాలు వస్తాయని తెలిపారు. గోసేవా సమి తి అభివృద్ధికి మంత్రి తీసుకుంటున్న చర్యలను స్ఫూర్తిగా తీసుకుని ఆ సంస్థకు తమవంతుగా భక్తిశ్రద్ధలతో రూ.10లక్షలు విలువ చేసే ట్రాక్టర్‌ను బహుకరించినట్లు వెల్లడించారు.

# మంత్రి టీజీ భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ జన్మదినం సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకట రెడ్డిలు మంత్రి టీజీ భరత్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను మంత్రి టీజీ భరత్‌కు అందచేశారు.



మంత్రి టీజీ భరత్‌కు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందిస్తున్న గౌరు దంపతులు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రమాణాలను పాటించండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



సర్టిఫికెట్లు అందుకున్న 16 మంది వైద్య సిబ్బందితో కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రమాణాలను పాటించి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహ కాలను పొందాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియా కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్యూరెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జాతీయ స్థాయి సర్టిఫికేషన్ కార్యక్రమానికి (ఎన్‌క్యూఏఎస్)గాను కేంద్ర ప్రభుత్వం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ ప్రమాణాలు పాటించిన 57 ఉత్తమ ప్రమాణాలు పాటించిన ఆసుపత్రులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ ఆసుపత్రులలో మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించినందుకు గాను ప్రోత్సాహకం రూపంలో సంవత్సరానికి రూ.3 లక్షలు, మూడు సంవత్సరాలకు రూ.9 లక్షలు అందజేస్తారని చెప్పారు. ఈ నగదుతో ఆసుపత్రులలో ఇంకా మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించి ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సదుపాయాలను ఏర్పాటు చేసుకొని వారు కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి నగదు లబ్ధిని పొందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం సదుపాయాల ఏర్పాటు కోసం కృషి చేసిన 16 మంది వైద్య సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, డీసీహెచ్ఎస్ లలితా, డీపీఎంఓ అంకిరెడ్డి, డిస్టిక్ క్వాలిటీ కన్సల్టెంట్స్ లక్ష్మణ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం.. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్

**నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాలలయన్స్ క్లబ్,ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం సంయుక్త నిర్వహణలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తల్లీ బిడ్డల ప్రత్యేక విభాగంలో మంగళ వారం తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులుడాక్టర్ రవికృష్ణఅధ్యక్షతన,నెరవాటిఆసుపత్రి నిర్వాహకులు, నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణ కుమారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి,జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత,నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,ఆసుపత్రి స్త్రీ,ప్రసూతి విభాగ అధిపతి డాక్టర్ పద్మజ, చిన్న పిల్లల విభాగాధిపతి డాక్టర్ అరుణ జ్యోతి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు పాల్గొని తల్లిపాల విశిష్టతపై రూపొందించిన కరపత్రాలు ఆవిష్కరణ చేశారు.తల్లిపాల విశిష్టత పై డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, డాక్టర్ నెరవాటి అరుణ కుమారి,డాక్టర్ పద్మజ ,డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ వసుధ, డాక్టర్ నర్మద, డాక్టర్ లక్ష్మి సౌజన్య,గర్భవతులకు,చంటి బిడ్డల తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. చంటి బిడ్డ తల్లులకు, గర్భవతులకు, ఆసుపత్రి వార్డులో ఉన్న బాలింతలకు 200 మందికి బ్రెడ్, పండ్లు నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ అరుణకుమారి సౌజన్యంతో పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ తరపున డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, డాక్టర్ పద్మజ,డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ అరుణ కుమారిలను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ సహదేవుడు,ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ పద్మజ, చిన్నపిల్లల విభాగ అధిపతి డాక్టర్ అరుణ జ్యోతి, నెరవాటి ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ అరుణకుమారి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు , కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి చంద్రశేఖర్, బాబురావు, చంద్రమోహన్, మామిళ్ల నాగరాజు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..ఏపీయూడబ్ల్యూజే , ఏపీ డబ్ల్యూ జెఎఫ్



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే, ఏ పీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారంఏపీయూడబ్ల్యూజే,ఏ పీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డే లో భాగంగా తహశీల్దార్ రవికి మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, పత్తికొండ తాలూకా అధ్యక్షులు చిన్నారెడ్డి,, ఏపీడబ్ల్యూజే నాయకులు మురళి, నాగేంద్ర, శేఖర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాతఅక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులుమంజూరు చేయాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రమాద భీమా పథకం తక్షణమే అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని,విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని,యాంటీ అటాక్ కమిటీలు పునరుద్దరించాలని, రైల్వేపాస్‌లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా..సిడిపిఓ లుక్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పుట్టిన బిడ్డతో పాటు ఎదుగుతున్న బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని వెల్దుర్తి సిడిపిఓ లుక్, సూపర్‌వైజర్ పద్మావతిలు అన్నారు. తల్లిపాలు వారోత్సవాలను వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలో వెల్దుర్తి 3,5వ అంగన్‌వాడి కేంద్రాలతోపాటు, మండల పరిధిలోని సూదేపల్లె గ్రామంలోని 1, 2వ అంగన్‌వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భవతులైనప్పటి నుండి ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు తీసుకున్న ఆహారంలో గోంగూర(పుండుకూర), పాలకూర, బచ్చలాకు వంటివి మంచి ఆహారమన్నారు. కావున గర్భవతులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.అంగన్‌వాడి టీచర్లు ఈదమ్మ, సరస్వతి, ఆశావర్కర్లు, హెల్పర్లు, సూదేపల్లి గ్రామంలో అంగన్‌వాడి టీచర్లు సాలమ్మ,రమణమ్మ, రేణుక, సంధ్య, షమీనా, హెల్పర్లు, బాలింతలు, గర్భవతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పద్మావతి

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు

**కర్నూలుస్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ.కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, గౌరవ సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు,ప్రధాన కార్యదర్శి కేశ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు ధరణి కిషోర్, ఖలీల్, హుస్సేన్, మస్తాన్, ప్రకాష్, నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అక్రిడిటేషన్ మంజూరులో అసంబద్ధమైన నిర్ణయాలు, నిబంధనలు విధించడం వల్ల 23 వేల నుంచి 9 వేలకు అక్రిడిటేషన్లు కుదించడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వస్తే అందరికీ అక్రిడిటేషన్లు ఇస్తామని కూటమి పార్టీల నేతలు చెప్పారన్నారు. అయితే ఏడాదిన్నర దాటిన ఇంతవరకు కొత్త అక్రిడిటేషన్ల ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. మూడునెలలకు ఒక్క సారి పొడిగిస్తూ పోతూనే ఉన్నారన్నారు. దీంతో చాలా జర్నలిస్టులు హెల్త్ కార్డు అవకాశం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్రిడిటేషన్లు రెన్యువల్ చేయకుండా కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇస్తామని మానిఫెస్టో లో పెట్టారని, ఎన్నికల ముందు హడావిడి చేయకుండా ముందుగానే అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రద్దు చేయబడిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తమిళనాడు, బీహార్ రాష్ట్రాల తరహాలో సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ అమలు లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, హెల్త్ కార్డు కింద ట్రీట్మెంట్ ఇవ్వడానికి చాలా హాస్పిటల్ నిరాకరిస్తున్నాయని, అలాగే ట్రీట్మెంట్ చేయడానికి ముందుకు వచ్చిన ఆసుపత్రులు అదనంగా అమౌంట్ అడుగుతున్నారని ఆరోపించారు.ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలోజిల్లాల వారీగా త్రైపాక్షిక కమిటిలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగేరాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టు యూనియన్లకు కు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను సీఎం, మంత్రుల దృష్టికీ పలుమార్లు తీసుకెళ్లినా ఇంతవరకు స్పందన లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలోఏపీయూడబ్ల్యూజే నాయకులురామయ్య,అశోక్ గౌడ్, మోహన్, ఇంతియాజ్, రాజశేఖర్, మల్లికార్జున, మంజు, రంగన్న, సుధాకర్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్, నాయకులు రఫీ, అంజి, వీడియో జర్నలిస్టులు చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వాట్సాప్ సేవలపై అవగాహన ర్యాలీ




**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ను తప్పక వినియోగించుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మండలంలోని మద్దూరు, లింగాల, పాములపాడు తదితర గ్రామాలలో ఆయన ఆధ్వర్యంలో ప్రజల చేతిలో ప్రభుత్వం (మనమిత్ర)పై ప్రత్యేక అవగాహన ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం వాట్సప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వంటి వాటితో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. దీంతో ప్రభుత్వ రంగ సేవలకు సంబంధించి సుమారు 200 యాప్ లలో లావాదేవీలు, ఫిర్యాదులు, ఇతర అంశాలు వంటివి చేసుకోవచ్చు అన్నారు.ఈ వాట్స్అప్ గవర్నెన్స్ దేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రంలోనే ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు చంద్రబాబుకు క్షీరాభిషేకం



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడులకు ఆర్థిక సహాయం అందజేసిన సీఎం చంద్రబాబు రైతు బాంధవుడని టీడీపీ నాయకులు రంగన్న, గోవిందు, బూత్ కన్వీనర్ వాల్మీకి రామనాయుడు, అన్నారు. మంగళవారం సీఎం చంద్రబాబునాయుడి చిత్రపటానికి టీడీపీ నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలనాయుడు, కృష్ణయ్య, ఆంజనేయులు, రంగస్వామి, నగేష్నాయుడు, పండు, పెద్దదుగ్గెన్న, గుడిసె హనుమంతు, పింజరి రాజు, రైతులు పాల్గొన్నారు.

# భూ తగాదా.. దయాదులపై దాడి

**తహశీల్దార్ కార్యాలయంలోనే గొడవ**





**మిడుతూరు, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో భూ తగాదాల్లో దాయాదులు ఓ వ్యక్తి పై దాడి చేసిన ఘటన. తాహసిల్దార్ కార్యాలయంలోనే మంగళవారం జరిగినదిఈ సంఘటన మిడుతూరుమండలం 49 బన్నూరు గ్రామానికి మహమ్మద్ అనీఫ్ ఫకీర్ సాహెబ్ , ఇద్దరికీ సర్వే నంబర్ 9,229 లో 2.74 సెంట్ల భూమి కలదు భూమిని కోర్టు ద్వారా పరిష్కరించుకున్నారు .అయితే మహమ్మద్ అనిఫ్ చనిపోవడంతో అతని భార్య కుమారుడు తహసిల్దార్ కార్యాలయానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకునారు అయితే రిసర్వే జరగడంతో ఆ గ్రామంలో జాయింట్ ఎల్పీ నెంబర్ ఉండడంతో పరిష్కరించమని తహసిల్దార్ దగ్గరికి రావడంతో పకీర్ సాహెబ్ భార్య శుకురున్ బితోమరియుఅనిఫ కుమారుడు జుబేర్ తల్లిఇద్దరు కార్యాలయంలోనే వాగ్ వివాదం చేసుకోవడంతో పెద్దమ్మపై దాడికి పాల్పడ్డాడు ఆమెకు రక్తగాయం కావడంతో మిడుతూరుప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాగా సీరియస్‌గా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మాట మాట పెరగడంతో గొడవ తీవ్ర మైంది.. దాడి జరుగుతున్న సమయంలో కొందరు తాసిల్దార్ కార్యాలయం వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# జర్నలిస్టుల హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

(మొదటిపేజి తరువాయి..)



మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇప్పటి వరకు జర్నలిస్టుల సమస్యలపై చర్యలు తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో పాత్రికేయులు ఎంతో నష్టపోయారన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు కూటమి ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన అక్విడేషన్లనే కొనసాగించడం దారుణమన్నారు. పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా అక్రిడేషన్ల గడువును పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటిలలో జర్నలిస్టుల యూనియన్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. స్కీమ్ అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక, పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద భీమా పథకాన్ని తక్షణం పునర్మించాలని డిమాండ్ చేశారు. విశ్రాంత జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛన్ పథకాన్ని మన రాష్ట్రంలోనూ ప్రారంభించాలని కోరారు. జిల్లా నాయకులతో పాటు పలువురు సీనియర్, జూనియర్ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగాప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ప్రజలు తప్పక సద్వి సద్వి నియోగం చేసుకోవాలని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి తారకేశ్వరి తెలియజేసారు. మంగళవారం స్థానిక జిల్లా పరి షత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రజల చేతిలో ప్రభుత్వం (మనమిత్ర)పై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వంప్రజల సౌకర్యార్థం వాట్సప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వంటి వాటితో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.వాట్సప్ నెంబర్ 9552300009 ద్వారా ప్రభుత్వ రంగ సేవలకు సంబంధించి సుమారు 200 దాకా పౌరసేవలను పొందవచ్చన్నారు. కార్యాలయాల చుట్టూతిరగకుండా వారిమొబైల్‌లోఉన్నవాట్సాప్ ద్వారా నేరుగా సేవలు పొందవచ్చున్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మన మిత్ర అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జీవయ్య, మండల పరిషత్ కార్యాలయ జూనియర్ సహాయకులు బషీర్,ఉపాధ్యాయులు, పంచాయ తీ,సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి


తహసీల్దార్కు వినతి పత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గోనెగండ్ల మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు అక్బరాబాషా, కిరణ్, కట్టుబడి ఖలీల్ ,దండుఖాజ,గౌష్,ఈశ్వర్, షఫీ, అనీఫ్, జయన్న, గజేంద్రరెడ్డి, షఫీబాషా, అన్నారు. మంగళవారం జర్నలిస్టు దే సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కొత్త అక్రెడిటేషన్లు అర్హులైన ప్రతి విలేకరికి ఇవ్వాలని అక్రెడిటేషన్ కమిటీలో జర్నలిస్టు యూనియన్స్ కు ప్రాధాన్యం కల్పించాలని, ప్రమాద భీమా తక్షణం పునరుద్దరించాలని అర్హులైన వారికి అందరికి స్థలం మరియూ ఇల్లు కంటించి ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాలలో మాదిరి జర్నలిస స్త్రీలకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాలసదన్ ను సందర్శించిన సంరక్షణ అధికారి


బాలసదనం సదన్‌లో పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆళ్లగడ్డ బాలసదనాన్ని మంగళవారం జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. బాలసదనం ఇన్చార్జి జ్యోతి తో మాట్లాడి అక్కడి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదనంలో ఉన్నటువంటి పిల్లలతో కలిసిభోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి 11 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు ఎవరైతే తల్లిదండ్రులను కోల్పోయారో, నిరాధారణకు గురైన బాలికలు బాలసదనంలో ప్రవేశానికి అర్హులన్నారు. జిల్లాలో ఎవరైనా ఉన్నా 10 98 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని, అలాగే జిల్లా కేంద్రమైన నంద్యాలలోని బాలల సంరక్షణ విభాగం కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. భారతి, సరస్వతి, హరి లక్ష్మి తదితరులు ఉన్నారు.

## రైతులు వ్యవసాయ పద్ధతులు పాటించాలి.. ఏవో సురేష్ బాబు




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** పంట వేసిన రైతులు వ్యవసాయ పద్ధతులు, సూచనలు కచ్చితంగా పాటించాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని గిరి గట్ల గ్రామాలలోని పొలాలలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు పంట వేసినప్పటినుండి కోత వరకు వ్యవసాయ పద్ధతులను పాటిస్తే అధిక దిగబడులు పొందవ చ్చునన్నారు. అదేవిధంగా ప్రతి రైతులు పంట మార్పిడి కచ్చితంగా చేయాలన్నారు. పంట మార్పిడి చేయకపోవడం వల్ల వేసిన పంట వేయడం వల్ల భూమి నిస్సారమవుతుందన్నారు. అందుకు ప్రతి రైతు కచ్చితంగా భూసార పరీక్షల నిర్వహించి పంట మార్పిడి చేయాలని రైతులనుకోరారు.ఏఈఓ లక్ష్మీనారాయణ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..**


మాట్లడుతున్న సీఐ మురళీధర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రూరల్ సీ.ఐ. మురళీధర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సిఐ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీస్ శాఖ పటిష్టమైనచర్యలు చేపడుతోందన్నారు.రూరల్‌పరిధిలోని చాగలమర్రి, ఆళ్లగడ్డ మండలం, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలలో ఈనెల 27న ఉత్సవాలు ప్రారంభమై 29న నిమజ్జనంతో ముగుస్తాయని సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ శాఖ నియమ నిబంధనలను వివరించడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అపసృతులకు తావు లేకుండా గట్టి చర్యలు చేపడుతోందన్నారు. ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద, ఊరేగింపు రోజున డీ.జేలకు అనుమతులు లేవన్నారు. పోలీసు శాఖ నియమ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ చౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన బి.సి ఇందిరమ్మ

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు మండలంలోని కాశీపురం గ్రామంలో రూ. 65లక్షలతో నిర్మించిన శ్రీ చౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన బి.సి ఇందిరమ్మను ఆలయ అర్చకులు, టీడీపీ నాయకులు, ప్రజలు


బి.సి ఇందిరమ్మకు స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు

ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బి.సి ఇందిరమ్మ మాట్లాడుతూ కాశీపురం గ్రామ పెద్దలు మరియు ప్రజల సహకారంతో శ్రీచౌడేశ్వరీదేవి ఆలయం నిర్మించడం చాలా సంతోషంగా ఉందని చౌడేశ్వరీ దేవి ఆశిస్సులతో కాశిపురం గ్రామం మరియు బనగానపల్లె నియోజకవర్గం సుభీక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతోఓ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు బి.సి ఇందిరమ్మ తెలిపారు.

# జలమయమైన ఆదోని

- 82.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు
- అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థతో రోడ్లపైకి చేరిన వరద నీరు
- నీటమునిగిన లోతట్టు ప్రాంతాలు


వాహనాలు కొట్టుకుపోతున్న దృశ్యం

**ఆదోనిటౌన్, మేజర్ న్యూస్:** హఠాత్తుగా కురిసిన కుండపోత వర్షబీభత్సానికి ఆదోని పట్టణం తడిసి ముద్దయ్యింది. మంగళవారం తెల్లవారుజామున కేవలం రెండున్నర గంటలవ్యవధిలోనేఏకంగా82.4మిల్లీమీటర్లవర్షపాతం నమోదయ్యింది .దీంతో పట్టణంలోని డ్రైనేజీలు పొంగి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కౌడల్ పేట్, మైనారిటీ కాలనీ, హనుమాన్ నగర్, కూరగాయల మార్కెట్,మండిగిరి, బోయగేరి తదితర పలు కాలనీలలోని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలలోకి నీరు చేరడంతో అక్కడి వ్యాపారస్తులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతు బజార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, కోర్టు ప్రాంగణం నీట మునిగింది. అంతేకాకుండా నూతన బైపాస్ రోడ్డు, బీవీఆర్ ఎస్టేట్ కాలనీ వద్ద వాగు పొంగి వరద నీరు ప్రవహించడంతో ఆ కాలనీ మొత్తం పూర్తిగా చెరువును తలపించింది. ఈ కుంభవృష్టి వర్షానికి ఎస్కేడి కాలనీ ఫస్ట్ రోడ్డులో ఓ భారీ వృక్షం నేలకొరిగింది.



నీటి మునిగిన ఆదోని రైతు బజార్

అత్యధికంగా వానకురవడంతో రోడ్లపై మోకాళ్లలోతు నీరు ప్రవహించింది.రోడ్లన్నీ నీళ్లు నిండటంతోఏదిరోడ్డో, ఏది గొయ్యో అర్థంగాక పట్టణవాసులు అవస్థలుపడ్డారు. రహదారులపై వరద నీరు చేరడం వల్లవాహనాలరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై చేరిన వర్షపు నీరు తొలగేంతవరకు ఇబ్బందులు తప్పలేదు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణ, చైర్ పర్సన్ లోకేశ్వరిలతో పాటు పలువురు నాయకులు లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. పలు ప్రాంతాలను పరిశీలించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఒక వర్షానికే ఆదోని పట్టణం ఇంతటి అతలాకుతలం కావడంతో స్థానిక ప్రజలు విస్తుపోతున్నారు. పట్టణంలో అస్తవ్యస్తమైన డ్రైనేజి వ్యవస్థ, మున్సిపల్ అధికారుల అలసత్వం, రాజకీయ నాయకులు తీరు మూలంగానే ప్రస్తుత ఆదోని పట్టణ దుస్థితికి ప్రధాన కారణమన్న విమర్శలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

## అక్రమంగా ఎల్లెల్సీ గ్రావెల్ తరలింపు

(మొదటి పేజి తరువాయి)

గ్రావెల్ తరలిస్తున్న ప్రదేశానికి చేరుకుని కాల్వ మట్టిని తరలిస్తున్నా వ్యక్తులను అదుపులోకి తీసుకొని గ్రేవెల్‌ను ఎవరి అనుమతి తీసుకొని తోలుతున్నారని ప్రశ్నించగా వారు కాలువ లస్కర్లు చెప్పినందు వల్లనే తాము గరుసును తోలుకోవడం జరిగిందని పోలీసులకు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. దీంతో పోలీసులు ఎల్లెల్సీ కాలువ పై అక్రమంగా గరసును తరలిస్తున్న విషయం పై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లిగా వారు కూడా గరుసును తోలుకునేందుకు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పడంతో పోలీసులు కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్ను కుండిపోయినట్లు తెలసింది.ఎల్లెల్సీ కాలువ పై ఉన్న గ్రేవెల్ ను అక్రమంగా తరలిస్తున్నందున కాలువకు ఇరువైపులా ఉన్న గట్లు పటిష్టత కోల్పోయి గండి ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు తుంగభద్ర దిగువ కాలువ పై పర్యటించి అక్రమంగా గరుసును కొల్లగొడుతున్న వారి పైన అలాగే వారికి సహకరిస్తున్న ఇరిగేషన్ కింద స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పలువురు అయకట్టు రైతులు జిల్లా కలెక్టర్‌ని, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను కోరుతున్నారు.

## నర్సాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** రామళ్ళకోట సెక్టార్ పరిధిలోని నర్సాపురం గ్రామం అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఏ.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల వెంట తిరుగుతూ గర్భవతులకు, బాలింతలకు, గ్రామ ప్రజలకు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం సూపర్‌వైజర్ ఏ.శ్రీదేవి మాట్లాడుతూ శిశు జన్మించిన మొదట తల్లిపాలు తాపించాలని తల్లిపాలలో ప్రోటీన్స్, ఐరన్ ఉంటాయన్నారు. కావున రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పుట్టిన శిశువుకి తల్లిపాలే శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ జ్యోతి, యంఎస్‌కె జయభారతి, తల్లులు, బాలింతలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.




## జాతీయ అధ్యక్షుడిని కలిసిన నాగమధు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయబానును యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్ మంగళవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. నూతనంగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఢిల్లీలోని యూత్‌కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయబానును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ దేశంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా, యువత ఉద్యోగ కల్పనకై, సమాజంలో యువత, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.

సూర్య
బుధవారం | 06 ఆగస్టు 2025

# టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



గోనెగండ్ల మండలంలోని పెద్దమరివీడు గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



పెద్దమరివీడులో సీసీరోడ్డును ప్రారంబించిన ఎమ్మెల్యే

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి లోని పెద్దమరివీడు గ్రామంలో సుపరి పాలన తొలి అ డుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు గ్రామాలలో రూ.15 లక్షతో వేసిన సీసీ రోడ్లును ఆయన ప్రారంభించారు. జలజీవని మ్షన్ పథకం ద్వార వేసు న్న పైప్ లైన్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఎంవీఎస్ స్కీం కింద రూ.19.5 కోట్లు తో 14గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రమైన గోనె గండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో జలజీవన్ మిషన్ తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామాభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికివందనం కింద రూ. 13వేలు అందిం చామని, ఈ నెల 15వ తేది నుంచి రాష్ట్రంలో ఎక్కడి కైన ఆర్టీసీ బస్సు ద్వార మహిళలకు ఉచితంగా ప్రయా ణించవచ్చునని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు టీడీపీ కట్టు బడి ఉందని తెలిపారు. ప్రభుత్వ ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఏమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజి ఏర్పాట చేశారని తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ ద్వార వ న ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరుఅందిస్తుందని క్యాబినెట్లో సీఎం ఆర్డీఎస్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టలను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు. మార్కెట్ యారు చెర్చన్ కురువ మలయ్య పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల డయాసీస్ బిషప్‌గా సంతోష్ ప్రసన్న రావ్



బిషెప్ సంతోష్‌ప్రసన్న రావ్‌కు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

– అంగరంగ వైభవంగా నూతన బిషప్ ప్రమాణ స్వీకారం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** సీఎస్ఐ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా నంద్యాల డయాసీస్ బిషెప్‌గా కామనూరి సంతోష్ ప్రసన్నరావ్‌ను నియమిస్తూ మంగళవారం చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మాడరేటర్ రూబెన్ మార్క్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. నంద్యాల హోలీక్రాస్ సెంటినరి చర్చ్‌లో నూ తన బిషెప్‌గా సంతోష్ ప్రసన్నరా వ్‌ను అభిషేకించి బిషెప్ బాధ్యతలను అప్పగించారు. నంద్యాల అధ్యక్ష మండల(నంద్యాల డయాసీస్ బిషెప్) పీఠాధిపతిగా ఎన్నికైన రెవరెండ్ సంతోష్ ప్రసన్నరావ్ ప్రమాణ స్వీకార ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మాడరేటర్ రూబెన్ మార్క్, జనరల్ సెక్రెటరీ ఫెర్నాండేజ్, సౌత్ ఇండియా పరిధిలోని బిషెప్‌లు, ఆఫీస్ బేరర్‌లు, ఇతర ప్రము ఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మాడరేటర్ రూబెన్ మార్క్ మాట్లాడుతూ గత 2024 సంవత్సరం ఏప్రిల్ నెలలో నంద్యాల అధ్యక్ష మండలపు పీఠాధిపతి ఎంపికకు జరిగిన ఎన్నికల్లో రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావ్ అర్హత సాధించారని, చెన్నైలోని సినాద్ అధికారులు ఎంపిక చేయ డం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బిషెప్ ఐజక్ వరప్రసాద్, కృష్ణ – గోదావరి బిషెప్ జార్జ్ కొర్నేలియాస్, డోర్నకల్ బిషెప్ పద్మారావు, కోయంబత్తూర్ డిసెస్ట్ తిమోతి రవీందర్, కర్నాటక సెంట్రల్ బిషెప్ హేమచంద్రకుమార్, మధురై బిషెప్ జయసింగ్‌ప్రిన్స్ ప్రభాకరన్, నంద్యాల డయాసిస్ పరిధిలోని నంద్యాల, కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం జిల్లాల్లో పని చేస్తున్న చర్చ్ ఫాదర్లు, క్రైస్తవులు హాజరయ్యారు.



నూతన బిషెప్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రముఖులు

## మండలంలో 3444 పీ-4కుటుంబాల గుర్తింపు

**– 1100కుటుంబాల దత్తతకు మార్గదర్శకుల అన్వేషణ – ఎంపిడిఓ రఘునాథ్**



మాట్లాడుతున్న ఎంపిడిఓ రఘునాథ్

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు రూరల్ మండల పరిధిలోని 25సచివాలయాల నందు 3444(పి4) బంగారు కుటుంబాలను గుర్తించినట్లు ఎంపిడిఓ జి రఘునాథ్ తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలో 303మంది సచివాలయ ఉద్యోగులు ఇప్పటికే ఒక్కోరు 5నుంచి 6బంగారు కుటుంబాలకు మార్గద ర్శకులుగా నిలిచారన్నారు. మిగిలిన 1100కుటుం బాలకు మార్గదర్శకుల కోసం సచివాలయ, పంచా యతీరాజ్ సిబ్బంది అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో చాలామంది పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని, వారి ద్వారా మిగిలిన కుటుంబాలను దత్తత తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. 3444బంగారు కుటుంబాల్లో 2923పి-4కుటుంబాలుగా సవరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో కడు పేదలు వస్తారని తెలిపారు. బంగారు కుటుంబాల్లో దీపం గ్యాస్ కనెక్షన్ ఉన్నవాళ్లు, ప్రభుత్వ ఉద్యోగ పెన్షన్ పొందని వారు, 200యూనిట్ల లోపు కరెంటు వినియోగిస్తున్న వారు, ఐటీ చెల్లించని వారు పి4 కుటుంబాలలోకి వస్తారని పేర్కొన్నారు. మండలంలో గొందిపర్ల సచివాలయం-2పరిధిలో అత్యధికంగా 338కుటుంబాలు, అత్యల్పంగా పసుపల సచివాలయం-2పరిధిలోని 8కుటుంబాలు మాత్రమే బంగారు కుటుంబాలుగా గుర్తించినట్లు తలలెఇపారు. పి-4 కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులంతా ఆ కటుంబాలకు ఏది అవసరమో గుర్తించి వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా, అర్హత ఉన్న వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఆర్థిక పురోగతి సాధించేలా మార్గనిర్దేశం చేయాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి ఇంకా ఎవరైనా ఉత్సాహం ఉన్నవారు ముందుకొచ్చి దత్తత తీసుకుని ఆ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

## చిరుత సంచారం.. భయాందోళనలో రైతులు..



కనిపించిన చిరుతపులి



పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు

**దేవనకొండ మేజర్‌న్యూస్ :** మండల ఫరిదిలోని తెర్నేకల్ మజారా గ్రామమైన బెల్లందొడ్డి సమీపంలో చిరుతపులి సంచారం చేయడంతో ఆయా పొలాల రైతులు భయాంధోళనకు గురవుతున్నారు.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గత నాలుగు రోజులుగా బెల్లందొడ్డి సమీపంలోని పొలాల యందు రాత్రి సమయంలో చిరుతపులి కనిపించిందని కాబట్టి సోమవారం రాత్రి బొలేరా వాహనం నందు ఉంటూ నిఘా ఉంచామని అయితే అనుకున్నట్లుగానే చిరుతపులి కనిపించడంతో మొబైల్ నందు వీడియో తీశామన్నారు.విషయం ఫారెస్టు అధికారులకు తెలియడంతో మంగళవారం పులి సంచరించిన ప్రదేశాలకు వెళ్లారు.అక్కడ పులి సంచరించిన ఆనవాళ్లు ఉన్నాయని గుర్తించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చిరుతపులి ఆనవాలు వాస్తవమేనని అయితే సోషల్ మీడియాలో వస్తున్న పులి వీడియో వాస్తవం కాదన్నారు.చిరుతపులిని అదుపులోకి తీసుకునేందుకు మేము తగు చర్యలు తీసుకుంటామని ఇందులో భాగంగా అక్కడక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.అంత వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏపీ మున్సిపల్ టీచర్స్ కార్యవర్గం ఎన్నిక




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నంద్యాల శాఖ నూతన కార్యవర్గంను ఎన్నుకు న్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి తెలిపారు. మంగ ళవారం స్థానిక మేఘన కోచింగ్ సెంటర్‌లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్య క్షులు వెంకట్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, బసవరాజులు వ్యవహరించా రు. నంద్యాల పట్టణ శాఖ గౌరవాధ్యక్షులుగా వరప్రసాద్ రెడ్డి, అధ్యక్షులుగా దేవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా మహేంద్ర దా రెడ్డి, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, కోశాధికారిగా సురేష్, తదితర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భ ంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల కు విద్యాధికారుల పోస్టులు మంజూరు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉపాధ్యా యులతో సమానంగా అన్ని అవకాశాలు కల్పించాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు.

## నంద్యాల వాసికి పిహెచ్‌డి ప్రదానం



జుబేర్ బాషాకు పిహెచ్‌డి ప్రదానం చేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఫరూక్ నగర్‌కు చెందిన ఎన్ఎండి జుబేర్ బాషాకు తిరుచినాపల్లిలోని భారతి దాసన్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసింది. ఏ ఫ్రేమ్వర్క్స్ ఫర్ డిమాండ్ బేస్డ్ వేరియేషన్ మేనేజ్మెంట్ ఇన్ రియూసబిలిటి ఇంజనీరింగ్ ఆఫ్ డొమైన్ స్పెసిఫిక్ సాఫ్ట్వేర్ కాంపోనెంట్స్ అనే అంశంపై ఈయన పరిశోధ నలు చేశారు. డా.గోపీనాథ్ గణపతి, సీనియర్ ప్రొఫెసర్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ భారతీదాసన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జుబేర్ చేసిన పరిశోధనలు నిమిత్తం పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేశారు. ఈయన ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో 19 సంవత్సరాలుగా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. డా.జుబేర్ బాషాకు సహచరులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## సెల్ ఫోన్ ద్వారా పౌర సేవలు పొందండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** సెల్ ఫోన్‌లో వాట్సాప్ ద్వారా హాయ్ చెప్పండి.. సేవలు పొందండి అని మండల అధికారులు మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ వినియోగం గురించి ప్రజలకు డోర్ టూ డోర్ తిరిగి అవగాహన కల్పించారు. మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ 9552300009 నంబర్‌ను ఫోన్‌లో సేవ్ చేసుకొని అవసరమైన పౌర సేవలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణదేవి, ఎంఈవో-1 ప్రతాప్‌రెడ్డి, ఎంఈవో-2 రఘురామిరెడ్డి, వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, వెలుగు సీసీ దాసన్న, పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి, వీఆర్‌వోలు, పొదుపు సంఘం మహిళలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

